తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం 26 మే 2026
పేజీలు : 8
Follow :



## జాగ్రత్తగా , అప్రమత్తంగా ఉండాలి
### కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం కార్పొరేషన్ మే-25 (జనంసాక్షి)**
జిల్లాలో తీవ్ర ఎండలు, వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున, ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు.వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు.బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ, తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని, పలుచటి, లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు.భారీ భోజనాలు, మద్యం, కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని, చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు.వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చెమట ఆగిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి, చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## పోచంపల్లి కొత్తగూడెం జంక్షన్ వద్ద అండర్‌పాస్ నిర్మాణానికి ఎంపీకి వినతి



**భూదాన్ పోచంపల్లి, మే 25 (జనం సాక్షి):**
భువనగిరి పార్లమెంట్ పరిధిలోని భూదాన్ పోచంపల్లి కొత్తగూడెం జంక్షన్ వద్ద అండర్‌పాస్ సౌకర్యం లేక వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో భువనగిరి అసెంబ్లీ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుత్తి బాలశంకర్ ఆదివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. విజయవాడ నేషనల్ హైవేపై తరచూ భారీ ట్రాఫిక్ ఏర్పడటంతో పోచంపల్లి నుండి హైదరాబాద్ కు వెళ్లే వాహనదారులు, స్థానిక ప్రజలు, రైతులు, విద్యార్థులు ఉద్యోగులు రోడ్డు దాటేందుకు మిగతా 2లో

## అంగన్వాడి నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్



**నూతనకల్ మే 25(జనంసాక్షి)**
బిఆర్ఎస్ పాలనలో నిర్మించి అభివృద్ధికి నోచుకోని పెదనెమిల గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చేతుల మీదుగా సోమవారం ప్రారంభం చేశారు ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో ప్రతి అంగన్వాడీ కేంద్రానికి పక్క భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు ఈ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించడానికి అహర్నిశలు కృషి చేసిన వారు జన్నారెడ్డి వివేక్ రెడ్డి ఎర్రపహాడ్ కాంగ్రెస్ యువజన నాయకుడు పసుల అశోక్ యాదవ్ తల్లి గారు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండ గా వారి నివాసంలో పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసోజు మధన చారీ ,నూతనకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సురకంటి లావణ్య పసుల వెంకన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న, లింగాల రామచంద్ర గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబెర్స్ చెప్పలపల్లి రాంబాబు, బొల్క స్రవంతి బొల్క చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమిరెడ్డి మల్లారెడ్డి గారు,పసుల యాదగిరి కాసోజ్ ఉపేందర్,సామ రాజశేఖర్ రెడ్డి, కాసోజు మధు గారు,చిప్పలపల్లి సందీప్,గుర్రం వెంకన్న,బొబ్బ సాయి రెడ్డి,కనకం వెంకన్న,కనకం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

### కరెంటు మెరుపుతో
## వరి చేను దగ్ధం
### రైతుకు రూ.50 వేల నష్టం



**ఆలేరు జనంసాక్షి :**
ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో విద్యుత్ వైర్ల రాపిడితో నిప్పు రవ్వలు పడి వరి చేను దగ్ధమైన సంఘటన కొల్లూర్ లో జరిగింది. గ్రామానికి చెందిన రైతు గంగరాజు రామకృష్ణకు చెందిన వరి పంట ఒక్కసారిగా మంటలకు ఆహుతై సుమారు 50 బస్తాల దిగుబడి నష్టం వాటిల్లింది. ఈ ఘటనలో రైతుకు దాదాపు రూ.50 వేల మేర ఆర్థిక నష్టం సంభవించినట్లు తెలిసింది. పంట నష్టం కారణంగా రైతు గంగరాజు రామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఈ ప్రమాదం మరింత కష్టాల్లోకి నెట్టిందని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి తగిన నష్టపరిహారం అందించాలని కోరారు.స్థానిక రైతులు కూడా బాధిత రైతుకు ప్రభుత్వం అండగా నిలిచి నష్టపరిహారం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కరెంటు మెరుపుల వల్ల పంటలకు నష్టం జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## నాలుగో సారి భారీగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు
**○పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యునిపై గుదిబండ ○ ప్రతి వాహనదారుడు పెట్రోల్ వృధాను తగ్గించాలి**

**మణుగూరు, మే 25 (జనంసాక్షి):**
దేశవ్యాప్తంగా మరోసారి భారీగా పెట్రోల్, డీజిల్,ధరలు పెరిగాయి, మూలిగిన నక్కపై తాటి పండు పడ్డట్టు గ్యాస్ నిత్యవసర సరుకులు తో మళ్ళీ పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో సామాన్యుడు పరిస్థితి దారుణం గా మారింది. ఇదిలా ఉండగా దేశంలో ఇంధన ధరలు పెరగడం ఇది నాలుగో సారి.. తొలిసారి పెట్రోల్‌రూ.3 పెంచిన ప్రభుత్వం ఆ తర్వాత రూ..87 పైసలు పెంచింది, ఇవ్వాళ మరోసారి చమురు ధరలు పెంచింది, పెంచిన ధరల వివరాల ప్రకారం లీటర్ పెట్రోల్ పై రూ.2.84 డీజిల్ పై రూ"2.86 చొప్పున ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెంచాయి, పెంచిన ఈ ధరలు ఈరోజు ఉదయం 6 గంటల నుంచి అమలులోకి వచ్చినట్లు తెలుస్తోంది.

**యుద్ధం పేరుతో పేదోడు బలి:**
యుద్ధం పేరుతో సామాన్యుని నడ్డి విరిచింది. ఇప్పటికే మూడు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన విషయం పాఠకులకు తెలిసింది, సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని పడుతోంది.ప్రస్తుతం పశ్చి మాసియాలో నడుస్తున్న యుద్ధ వాతావరణం కారణం గా ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు పెరుగు తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20 శాతం చమురు రవాణా జరిగే స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ మార్గం గుండా రవాణా నిలిచిపోవడంతో చ మురు సరఫరా ఆగిపోయింది. దీంతో వరుసగా నాలుగో సారి పెంచినట్లు చెబుతోంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధరలు భారీగా పెరిగాయి. బ్యారెల్ ధర వి100 మార్కును దాటిపోవ డంతో భారత్ లో ఇంధన ధరలను పెంచక తప్పలేదు. అయితే అంతర్జాతీ యంగా ముడిచమురు ధరలు పెరిగినప్పటికీ, దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు గత కొన్ని వారాలుగా సామాన్యులపై భారం పడకుండా ధరలను స్థిరంగా ఉంచాయి. దీనివల్ల ఆ కంపెనీలు దాదాపు రూ.1000 కోట్ల భారం పడుతుందని ప్రభుత్వం చెప్పుకొచ్చింది. ఈ నష్టాలను భర్తీ చేసుకు నేందుకే మళ్ళీ ధరల ను పెంచుతున్నట్టు కేంద్రం పేర్కొంది.




**వాడకం తగ్గించాలి:**
రోజు రోజుకు వాహనాల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది.పెట్రోలు బంద్ అనగానే వాటర్ క్యాన్లు బాటిల్స్ లో నిలువ చేసుకుంటారు కానీ రోజువారి దినచర్యలో భాగంగా వృధాగా పెట్రోల్ ఖర్చు చేస్తున్నామనే ఆలోచన వినియోగదారులు రావాలి. చిన్నచిన్న పనులకు తక్కువ దూరంలో ఉన్న ఏరియాకు వానాలను వాడుతుంటారు. కొంతమంది వానాన్ని రన్నింగ్ లో పెట్టి మాట్లాడతారు..అలగే ట్రాఫిక్ లో వాహనాలు నిరంతరంగా రన్నింగ్ ఉంచుతారు. అవసరం ఉంటేనే వాహానాన్ని బయటకు తీయాలి. ఇలా ప్రతి ఒక్కరు పెట్రోల్ ఆదా చేయగలిగితే కొంతవరకు పెట్రోల్ సంక్షోభాన్ని ఎదుర్కోగలము.

## కుక్కల దాడిలో మహిళ మృతి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనంసాక్షి :**
లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సి కాలనీలో విషాదం.. కాలనీకి చెందిన మారె రాములమ్మ(60) అనే మహిళ గ్రామ సమీపంలోని పొలాల్లోకి తన మేకలను మేపేందుకు తోలుకొని వెళుతుండగా అకస్మాత్తుగా కుక్కల గుంపు మహిళపై దాడి చేసాయి.. దీంతో తీవ్రంగా గాయపడిన మారె రాములమ్మను స్థానికులు హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. దీంతో చాతకొండ పంచాయతీ ప్రజలు భయాందోళన చెందుతున్నారు.వీధి కుక్కలను నియంత్రించడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ, గతంలో అనేక మార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదంటూ బంధువులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మనుషుల ప్రాణాలు అంటే లెక్కలేదా అంటూ ప్రశ్నిస్తున్నారు.రాబోయే రోజుల్లో హక్కుల కోసం కాదు కుక్కలను, కోతులను నియంత్రించండి అంటూ ఉద్యమాలు చెపట్టాల్సి ఉంటుంది, అంటూ స్థానిక వాట్సప్ గ్రూపుల్లో మెసేజులు వైరల్ అవుతున్నాయి.



# అన్నదాతల కన్నీటి శోకం.. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యానికి నిదర్శనం

**యరుగండ్లపల్లి కొనుగోలు కేంద్రంలో ఆరుగాలం కష్టం నీటిపాలు**

**తడిసిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలి: సర్పంచ్ సంతోష్ యాదవ్ డిమాండ్**

**మర్రిగూడ, మే 25 (జనంసాక్షి)**

అకాల వర్షం దెబ్బకు యరుగండ్లపల్లి వద్ద కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన వందల క్వింటాళ్ల ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. కళ్లముందే పంట నీటిపాలు కావడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమవుతున్నారు. రైతుల ఈ దుస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, పాలనా వైఫల్యమే కారణమని గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.సోమవారం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్, తడిసిన వడ్లను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. “వారాల తరబడి రైతులు ఇక్కడే పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదు. లారీల కొరత, మిల్లుల వద్ద అన్లోడింగ్ సమస్య అంటూ సాకులు చెప్పి రోజుల తరబడి ధాన్యాన్ని తరలించలేదు. ఆ జాప్యం వల్లే ఈ రోజు రైతన్న గుండె పగిలేలా ఏడుస్తున్నాడు” అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వాతావరణ శాఖ వర్ష సూచన చేస్తున్నా, కనీసం తార్పాలిన్ కవర్లు కూడా సరఫరా చేయలేని ఈ అసమర్థ ప్రభుత్వం వల్లే రైతుల పంటంతా తడిసిపోయిందని మండిపడ్డారు. “కల్లాల్లోనే తూకం వేసిన ధాన్యాన్ని కూడా మిల్లులకు తరలించకుండా రోజులు గడపడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట. రైతుల ఉసురు తగలక తప్పదు” అని



శాపనార్థాలు పెట్టారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇలాంటి కష్టాలు ఎప్పుడూ రాలేదని, గిట్టుబాటు ధరతో పాటు సకాలంలో కొనుగోలు ప్రక్రియ పూర్తయి రైతన్న సంతోషంగా ఇంటికి వెళ్లేవాడని ఆయన గుర్తుచేశారు. “కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్నదాత హరిగోసలు పడుతున్నాడు. ఇది పాలనా వైఫల్యం కాక మరేమిటి?” అని నిలదీశారు.తడిసిన ధాన్యానికి మొలకలు వచ్చే ప్రమాదం ఉందని, రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని సర్పంచ్ తెలిపారు. “ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా, తరుగు పేరుతో కోతలు వేయకుండా తడిసిన ప్రతి గింజను మద్దతు ధరకే బేషరతుగా కొనుగోలు చేయాలి. మిల్లుల దందాను అరికట్టాలి” అని డిమాండ్ చేశారు.”రైతుల కడుపు కొట్టే ఈ ప్రభుత్వ తీరును సహించేది లేదు. మా డిమాండ్లను నెరవేర్చకపోతే రైతులందరితో కలిసి కొనుగోలు కేంద్రాల వద్దే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం. రోడ్లపై ధర్నాలు చేస్తాం. అప్పుడు ఈ ప్రభుత్వానికి అన్నదాతల సత్తా ఏమిటో తెలుస్తుంది” అని సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.



**కాసోజు శంకరమ్మ, చిట్యాల స్వాతి సన్మాన కార్యక్రమాన్ని**

# విజయవంతం చేయండి

**శాసనసభ్యులు మందుల సామేలు**

**తుంగతుర్తి, మే 25, (జనంసాక్షి)**

ఈనెల 29న మోత్కూరులో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులుగా ఎన్నికైన కాసోజు శంకరమ్మ, చిట్యాల స్వాతి లకు జరిగే సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు, సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు, ప్రత్యేక తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకురాలు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మనమరాలు చిట్యాల స్వాతి, తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి మాతృమూర్తి కాసోజు శంకరమ్మ లకు మహిళా కమిషన్ సభ్యులుగా ఎంపిక చేసి ప్రభుత్వం ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం చేసిందన్నారు, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ సన్మాన సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరుకానున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బికోజి,జిల్లా నాయకులు రేగటి రవి, సుంకరి జనార్ధన్,రేగటి వెంకటేష్, పొన్నాల సృజన్ , దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మాచర్ల అనిల్, గంగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్**

**వలిగొండ, మే 25( జనంసాక్షి)**



మండల కేంద్రంలోని మహిళా శక్తి భవన్ మందు 8వ రోజుకు చేరిన సమ్మెకు మద్దతుగా అఖిల భారత యువజన సమాఖ్య ఏఐ వైఎఫ్ సంపూర్ణ సంఘీభావ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో వీవోఏ లు నిరుపేద మహిళలకు పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అనేక సేవలు చేస్తూ మహిళలకు పెద్దపీట వేస్తున్నాం అంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వి ఓ ఏ ల పై చిన్న చూపు చూస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల హామీలలో వివోఏలకు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేస్తామని చెప్పినముఖ్యమంత్రి నేటికీ వారి సమస్యలు పరిష్కరించకపోగా గత 8 రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో పాల్గొన్న వివోఏ ల సమస్యలు తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సెర్ప్ ఉద్యోగుల గుర్తించి, కనీస వేతనం 20వేల రూపాయలు ఇస్తూ , హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని అన్నారు. సంఘాల డాటా ఎంట్రీ చేయడానికి ట్యాబ్లు అందించాలని, వివోఏ ల కాలపరిమితి 58 జీవోను సవరించాలని వీరి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు అధ్యక్షులు చెగూరి బాలమణి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి, కనక బోయిన నందు, వివోఏలు మద్దెల ఇందిర, బత్తిని పద్మ, గాదె లక్ష్మి, ఎడమ లావణ్య, కళ్లెం సబిత,కొత్త మానస, చాడ అలివేలు, అన్నెపర్తి బిక్షపతి, పూదూరి నవనీత తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి కొత్తగూడెం జంక్షన్ వద్ద అండర్‌పాస్ నిర్మాణానికి ఎంపీకి వినతి



చాలా సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కొత్తగూడెం పోచంపల్లి ఎక్స్ రోడ్ వద్ద అండర్‌పాస్ నిర్మాణం చేపడితే ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. సమస్య తీవ్రతను వివరించగా ఎంపీ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి అండర్‌పాస్ నిర్మాణం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి స్పందించిన ఎంపీకి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులకు గుదిబండగా మారనున్న విద్యుత్తు

**తుంగతుర్తి మే 25 (జనంసాక్షి)**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఆర్ డి ఎస్ ఎస్( రివ్యాంపుడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కిం) ప్రీపెయిడి మీ టర్ల విధానాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాని ప్రయత్నంన్నీ మానుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య అన్నారు, సోమ వారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ విధానం వలన లక్షలాది మంది రైతాంగానికి విద్యుత్ అనేది గుదిబండగా మారిపోయే ప్రమాదం ఉందని అన్నారు, వ్యవసాయానికి విద్యుత్ మోటార్ కనెక్షన్ కోసం ఇప్పుడు కల్పిస్తున్న ప్రభుత్వ సబ్సిడి పూర్తిగా ఎత్తి వేసి మొత్తం అయ్యే ఖర్చు రైతుల పై భారం పడుతుందని అన్నారు , ఉచిత విద్యుత్ అనేది రాష్ట్ర ప్రభుత్వం చెప్పకనే రద్దు చేస్తుందని అన్నారు రెండువందల యూనిట్లు ఫ్రీ గా పొందే గృహ వినియోగ దారులుగా ఉన్న పేద మధ్య తరగతి చెందిన ప్రజలందరూ ముందుగానే డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో వచ్చే ప్రమాదం ఉందని అన్నారు . ముఖ్యమంత్రి గా కేసీఆర్ ఉన్నప్పుడు నేను నా రాష్ట్ర రైతాంగానికి మోటార్లవద్ద మీటర్లు బిగించే ది లేదని చెప్పడం జరిగిందని అట్లాంటి నాయకుని ప్రభుత్వాన్ని పోగొట్టుకొని రేవంత్ రెడ్డి మాటలు విని ఓట్లేస్తే ప్రజల. రైతుల పాలిట గుదిబండలాగా మారారని విమర్శించారు, రైతు వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు.రైతులకు ప్రజలకు.. భారమయ్యే ఆర్ డి ఎస్ ఎస్ కేంద్ర విద్యుత్ విధానాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్. మండల నాయకులు గాజుల యాదగిరి గోపగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వివోఏ లకు 20 వేల కనీస వేతనం కల్పించాలి

**పర్సనబోయిన యాదగిరి**

**చండూరు, మే 25 (జనంసాక్షి)**

వివోఏ లకు 20000 కనీస వేతనం కల్పించాలని చండూరు మండల వివోఏ ల సంఘం చండూరు మండల అధ్యక్షులు పర్సనబోయిన యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మోకాళ్ళపై నిలబడి సోమవారం నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు చండూరు మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు చెందిన వివోఏలు గత ఎనిమిది రోజులుగా శాంతియుతంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వివోఏలకు పని ఒత్తిడి అధికమవుతున్న నేపథ్యంలో కనీస వేతనం 20 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు. అదేవిధంగా వివోఏ లను సేర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా పదో తరగతి కల్పించాలని పేర్కొన్నారు. వివోఏ లకు సామాజిక ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. అదేవిధంగా తమ మొబైల్ ఫోన్లలో డేటా ఏంటి చేయాలంటే ఇబ్బందిగా ఉంటుందని కావున ట్యాబ్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే జీవో నెంబర్ 58 ను సవరించాలని, ఇంకా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల వివో ఏల సంఘం కార్యదర్శి అహల్య, కోశాధికారి లలిత, వివోఏలు శశికళ, రాణి, కవిత, లింగయ్య,సులోచన, నాగమణి, విజయలక్ష్మి, నిర్మల,అరుణ, యాదమ్మ, కరుణ, కల్పన, అమృత, అరుణ, రేణుక, వెంకటమ్మ, అనిత,తదితరులు పాల్గొన్నారు.

# సారపాక లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**బూర్గంపహాడ్ మే 25 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాకలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. సారపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-2006 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఇరవై సంవత్సరాల తర్వాత 2026 మే 24 ఆదివారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో ఒకే చోట కలుసుకున్నారు. ఇరవై సంవత్సరాల తర్వాత చదువు చెప్పిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో కలిసి స్నేహితులంతా వాళ్ళు చదువుకున్న పాఠశాల లోనే రోజంతా ఆట పాటలతో ఆనంద ఉత్సాహాలతో గడిపి, అప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ఆనంద్, లక్ష్మీ నారాయణ, రమణ, నారాయణ, బాలాజీ, ప్రభావతి, కృష్ణ కుమారి, పద్మావతి, దూదాబాయిలను ఆహ్వానించి శలువా కప్పి సన్మానించారు. అంతకు ముందు విద్యార్థిని, విద్యార్థులు ఇప్పటి వాళ్ళ జీవనం గురించి తెలియచేస్తూ, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తరగతి గదులలో చేసిన చిలిపి చేష్టలను యాది చేసుకున్నారు. రోజంతా పిల్లా పాపలతో కలిసి గడిపారు. విద్యార్థిని విద్యార్థులు మాట్లాడిన అనంతరం వారిని ఉద్దేశిస్తూ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీరందరూ మంచి హోదాలలో ఉండడం చాలా సంతోషంగా ఉందని, గురువులకు ఇంతకన్న ఆనందం ఇంకేమి ఉంటుందని, మమ్మల్ని మీరు ఇంకా గుర్తు పెట్టుకొని ఇలా పిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనంద ఉత్సాహాలతో గడిపారు.



# గొళ్ళపాడు గ్రామంలో పామాయిలు తోట దగ్ధం

**ఖమ్మం రూరల్, మే 25 (జనంసాక్షి):**

ఖమ్మం రూరల్ మండలంలోని గొళ్లపాడు గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 10 ఎకరాల పామాయిల్ తోట పూర్తిగా మంటల్లో కాలిపోయింది. ఈ ఘటనలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. బాధిత రైతులు షాబాద్ శ్రీనివాస్ రెడ్డి, షాబాద్ హనుమంతు రెడ్డి, మద్ది మల్లారెడ్డి లకు చెందిన పామాయిల్ తోటలు అగ్నికి ఆహుతయ్యాయి. చేతికొచ్చిన పంట పూర్తిగా బూడిదై పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతుల మోటార్లు, స్టార్టర్లు, పైపులు కూడా మంటల్లో కాలిపోయాయని తెలిపారు.భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతులు కోరారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన పామాయిల్ తోటలను ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి పరిశీలించారు. బాధిత రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు.పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ పంతులు నాయక్, లింగా శ్రీనివాసరావు, షాబాద్ మాధవ రెడ్డి, తొండల రవి, సింగిరెడ్డి బోసి రెడ్డి, సింగిరెడ్డి రామిరెడ్డి, మండడి వెంకట్ రెడ్డి, శ్యామల రామ్ రెడ్డి, రుద్ర ఉపేందర్, శావిడి కరుణాకర్, కొండం ప్రభాకర్, సంపేట శీను, పరికపల్లి సుదర్శన్, టీం పొంగులేటి పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్ ఆరేంపుల బద్రిసాయి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

## గొలనుకొండలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గ్రామ కమిటీల ఎన్నిక

## విద్యా చైతన్యంపై నాయకుల పిలుపు



**ఆలేరు జనంసాక్షి :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలోని మాతమ్మ దేవాలయ ఆవరణలో సోమవారం ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల గ్రామ కార్యవర్గ సమావేశం ఉత్సాహంగా నిర్వహించారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశానికి సంఘము సీనియర్ నాయకుడు భైరపాక బెంజిమెన్ మాదిగ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, ఆలేరు మండల ఇంచార్జి నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, ఆలేరు మండల కో ఇంచార్జి కందుల నర్సింగ్ రావు మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మూడు దశాబ్దాలుగా జరిగిన ఉద్యమ ఫలితాలను ప్రతి విద్యార్థి ఉపయోగించుకునేలా గ్రామ స్థాయిలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సెలవుల సమయంలో గ్రామాల్లో ఉన్న విద్యార్థులను చదువుపై దృష్టి సారించేలా ప్రోత్సహించి, వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను అందిపుచ్చుకునేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించి, మాదిగల ఆత్మగౌరవ ప్రతీక అయిన ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో సంఘటిత శక్తిని పెంపొందించేందుకు యువత ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా గొలనుకొండ గ్రామ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా తాండ్ర సుధాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా భైరపాక సందీప్ మాదిగ ఎన్నికయ్యారు. ఎం ఎస్ పి గ్రామ శాఖ అధ్యక్షులుగా బాకీ రాములు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా చందేపల్లి ఆనంద్ మాదిగ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భైరపాక బెంజిమెన్ మాదిగ, సుంచు అలెగ్జాండర్ మాదిగ, ముస్త్యాల మల్లయ్య మాదిగ, కాంద్రు ప్రభాకర్ మాదిగ, మారుపల్లి పాండు మాదిగ, మారుపల్లి ప్రవీన్ మాదిగ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఈద్గా వద్ద పటిష్టమైన బందోబస్తు కు వినతి

**దేవరకొండ, మే 25(జనంసాక్షి)**

ఈ నెల 28న (గురువారం) జరిగే ఈద్ - ఉల్ జుహ (బక్రీద్ పండుగ ) సందర్భంగా పట్టణ శివారులోని స్థానిక ఈద్గాలో జరిగే ప్రత్యేక ప్రార్థనలకు పటిష్టమైన బందోబస్తు ఇవ్వాలని కోరుతూ దేవరకొండ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి వెంకట్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. నమాజ్- ఏ - ఈద్ - ఉల్ అదా సందర్భంగా దాదాపు 5 వేల మంది హాజరయ్యే ఈద్గా వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా నియంత్రణ చేపట్టాలని, ఎలాంటి అవాంచనియా సంఘటనలు జరగకుండా... శాంతిభద్రతల పరిరక్షణకు తగినంత మంది పోలీసులను కేటాయించాలని ఈ సందర్భంగా కమిటీ కోరింది.

**మున్సిపల్ అధికారులకు వినతిపత్రం**

ఈద్గా పరిసరాలలో పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని,చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయాలనీ బ్లీచింగ్ చల్లడం,పార్కింగ్ స్థలాలను కేటాయించాడం , నమాజ్ కు వచ్చే వారికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానిక మున్సిపల్ షానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ను ఈ సందర్భంగా కమిటీ కోరింది.ఈ కార్యక్రమం లో ఈద్గా కమిటీ ప్రధాన కార్యదర్శి యండి ఇలియాస్ పటేల్, సభ్యులు మార్కెట్ డైరెక్టర్ సయ్యద్ దస్తగిర్, ఖాజా మైనొద్దీన్, యండి ముజీబ్ యండి షబ్బీర్, ఎస్ కె బురానోద్దీన్, మహ్మద్ షఫీఉల్లా, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయనీ లో ఘనంగా గోపూజ అన్నదానం

**మేళ్లచెరువు (జనం సాక్షి)**



శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం మేళచెరువు లో సోమవారం తొలి అభిషేకము వాయు లింగ అభిషేకము మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము ఇష్టకామేశ్వరి అమ్మవారికి అభిషేకము రాహు కేతువులకు ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమం అనంతరం గోపూజోత్సవం మహా నివేదన తీర్థ ప్రసాద వినియోగము అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నవీన్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి నాగేల్ల శంబిరెడ్డి ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పెండ్లి లచ్చయ్య బారెడ్డి వెంకటరెడ్డి బుస్సా రామారావు అంజిరెడ్డి అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ ధనుంజయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పెళ్లిరోజు సందర్భంగా అనాధాశ్రమంలో పండ్ల పంపిణీ

**యాదగిరిగుట్ట మే 25 ( జనంసాక్షి)**



ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా సహృదయ అనాథాశ్రమంలో పండ్ల పంపిణీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గుండు నరసింహా గౌడ్ . ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట మండల ఉపాధ్యక్షులు మైలార్ గూడెం ఉపసర్పంచ్ బండి అశోక్, యాదగిరిగుట్ట టౌన్ ఉపాధ్యక్షులు కౌకుంట్ల బాల్ రెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే జమాల్ చింతకింది రాజు నేత, గోర్ల నరేష్ నేత, షేక్ హుస్సేన్, ఆరే సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్థిని, విద్యార్థులకు ఘన సన్మానం

**మధిర, మే 25 (జనంసాక్షి):** మార్చి, 2026 పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 550, అంతకంటే ఎక్కువ మార్కులు వచ్చిన మధిర మండలంలోని 72 మంది విద్యార్థిని, విద్యార్థులను కులమతాలకతీతంగా, ప్రభుత్వ మరియు ప్రైవేటు అనే తారతమ్యం లేకుండా మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా సత్కరించడం జరిగింది. చారుగుండ్ల నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, విద్యా కమిటీ ప్రధాన కార్యదర్శి పెనుగొండ ఉపేందర్, ఖమ్మం స్టెమ్స్ పార్క్ జూనియర్ కాలేజ్ మరియు రెజొనెన్స్ కాలేజ్ అధినేత కొండా శ్రీధర్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య పెద్దలు, జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ కుమార్, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ రంగా హనుమంతరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పొల్సాయి వెంకటేశ్వరరావు, ఖమ్మం వాసవి క్లబ్ నాయకులు కడవెండి విశ్వనాథ్, వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు కురువెళ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాసరావు, వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు, మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు పుల్లఖండం చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంగవేటి రాజశేఖర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ కర్నాటి రామ్మోహన్రావు, రిటైర్డ్ ఎంపి డి ఓ మాధవరపు నాగేశ్వరరావు, మధిర పెన్షనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరిట్ సాధించిన అపూర్వ విద్యార్థినీ, విద్యార్థులకు మధిర మండల ఆర్యవైశ్య సంఘం మెరిట్ సర్టిఫికెట్, మెడల్, సర్టిఫికెట్స్ పెట్టుకొనుటకు జిప్ ఫైల్, శాలువా, వాటర్ బాటిల్, పెన్ను, స్వీట్ ప్యాకెట్ లతో ఘనంగా సత్కరించడం జరిగింది. మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి కాజా చక్రధర్ రావు, కోశాధికారి చెడే రామకోటేశ్వర రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నేరెళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, కాజా శ్రీనివాసరావు, వేములపల్లి ప్రసాద్, కేతేపల్లి సురేష్, కొత్తగుండ్ల హరికృష్ణ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పర్యవేక్షించారు.



## వడదెబ్బకు మహిళ మృతి



బూర్గంపహాడ్ మే 25 (జనంసాక్షి)

వడదెబ్బకు మహిళ మృతిచెందిన ఘటన మండల పరిధిలోని టేకులచెరువు గ్రామంలో జరిగినది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... టేకులచెరువు గ్రామానికి చెందిన దాసరి దుర్గమ్మ (56) ఆదివారం ఎండవేడిమికి తట్టుకోలేక డీహైడ్రేషన్ కు గురైంది. దీంతో కుటుంబసభ్యులు దుర్గమ్మను చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు. అయితే అప్పటికే ఆమె పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఎండతీవ్రతను తట్టుకోలేక ఇప్పటికే మండలంలో పినపాక పట్టీనగర్, బూర్గంపహాడ్ లో ఒకరు, సారపాకలో ఇద్దరు చొప్పున వడదెబ్బకు మృతి చెందగా తాజాగా టేకులచెరువుకు చెందిన మహిళ దుర్గమ్మ వడదెబ్బతో మృతిచెందడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## బాధితురాలికి నేస్తం ట్రస్టు వారి ఆర్థికసాయం



**బూర్గంపహాడ్ మే 25 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ కు చెందిన నేస్తం ట్రస్టు ఆధ్వర్యంలో సారపాక గ్రామానికి చెందిన బాధితురాలికి ట్రస్ట్ నిర్వాహకులు సోమవారం రూ.8 వేలు ఆర్థికసాయం అందించారు. వంటశాల నర్మద ఇటీవల సారపాక వినాయక ఆలయంలో ప్రతిష్ట సమయంలో జరిగిన ప్రమాదంలో రెండు కాళ్ళు, వెన్నుపూస విరిగి మంచాన పడటంతో నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకున్న నేస్తం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి తన ట్రస్టు సభ్యులతో కలిసి సోమవారం ఆమె అద్దెకు ఉన్న ఇంటికి వెళ్లి ఈ ఆర్థికసాయం అందించడం జరిగిందని తెలిపారు. దాతలు ఈ నిరుపేద కుటుంబానికి తమవంతు సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, గౌరవ సలహాదారులు సురేష్, సభ్యులు దుగ్గిరెడ్డి బాలనారాయణ రెడ్డి, సోము రఘునాథ రెడ్డి, జింకల రాంగోపాల రెడ్డి, కైపు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఖాదర్ బాబాకు ఎంపీజే బృందం శుభాకాంక్షలు

**ఖమ్మం కార్పొరేషన్ , మే 25( జనంసాక్షి)**

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన మహమ్మద్ ఖాదర్ బాబాను మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) జిల్లా బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో సభ్యులు ఖాదర్ బాబాను వారి కార్యాలయంలో కలిసి పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీజే నాయకులు మాట్లాడుతూ, మహమ్మద్ ఖాదర్ బాబా ప్రజాసేవా దృక్పథంతో గ్రంథాలయ వ్యవస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ నాసర్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఎంఎ గఫార్, జిల్లా కోశాధికారి ఎండి హకీమ్, కార్యదర్శులు ఎండి రజబ్ అలీ, ఎస్టీ రఫీక్, మీడియా ఇంచార్జ్ టి ఎస్ చక్రవర్తి, సభ్యులుఎండి మహమూద్, షర్ఫుద్దీన్, చోటు భాయ్, ఎండి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక

**టేకులపల్లి, మే 25(జనంసాక్షి):** అఖిల భారత రైతుకూలీ సంఘం( ఏఐకేఎంఎస్) మండల అధ్యక్ష కార్యదర్శులు గా గుగులోత్ రామచంద్, భూక్య హర్ష లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు తుపాకుల నాగేశ్వరరావు తెలిపారు. టేకులపల్లి లో సోమవారం జరిగిన అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్ )మండల జనరల్ బాడీ సమావేశం వీరిని ఎన్నుకొన్నట్లు తెలిపారు.







# కుటుంబాన్ని పోషించడానికి వెళ్లి తానే కుటుంబానికి భారమయ్యాను

### ప్రమాదానికి గురైన ఆర్టీసీ ఔట్సోర్సింగ్ డ్రైవర్ ఆవేదన

**టేకులపల్లి, మే 25(జనంసాక్షి):** పేద కుటుంబంలో జన్మించిన ఓ నిరుద్యోగి తన భార్య పిల్లలను పోషించడానికి ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు, పొట్ట భాగంలో తీవ్ర గాయం అవడంతో రు. 10 లక్షల రూపాయల ఖర్చుతో వైద్య చికిత్సలు పొందినప్పటికీ మంచానికే పరిమితమై తాను పోషించాల్సిన కుటుంబానికి తానే భారమైన సంఘటన ఎంతో ఆవేదనకు గురిచేస్తుంది. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం చంద్రు తండా గ్రామపంచాయితీలోని సూర్య తండా గ్రామానికి చెందిన ధరావత్ రవి /రాజు కొత్తగూడెం డిపో నందు ఆర్టీసీలో ఔట్సోర్సింగ్ బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న రవికి మార్చి 26వ తారీఖున రోజంతా తన డ్యూటీ ముగించుకొని సాయంత్రం 9 గంటలకు ఇంటికి వెళ్లదలచగా అదనపు డ్యూటీ చేయాలని ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేసి,భద్రాచలం వెళ్లాలని చెప్పారు. భద్రాచలం వెళ్లి తిరిగి కొత్తగూడెం వస్తుండగా మార్గం మధ్యలో నవభారత వద్ద ఉన్న కే సీఎం బంకు వద్ద బస్సు యాక్సిడెంట్ అయి తన రెండు కాళ్లకు, పొత్తికడుపులో దెబ్బ తగిలిందని, ట్రీట్మెంట్ చేసి రెండు కాళ్లకు ఆపరేషన్ చేయగా కడుపులో చిన్న పేగును తొలగించి ఆపరేషన్ చేశారు. ఖమ్మం హాస్పిటల్లో 10 లక్షల రూపాయలు ట్రీట్మెంట్ కి ఖర్చయిందని బాధితులు తెలిపారు. ఇప్పుడు మంచాన పడి ఉన్న ఆర్టీసీ యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని,ఆ ఆర్టీసీ ఉద్యోగంతోనే జీవనం పొందుతున్నానన్నారు. దయచేసి ఉన్నతాధికారులు ఆర్టీసీ యాజమాన్యం సాయం చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు కోరుకుంటున్నారు.

## ధాన్యం కొనుగోలు జాప్యంపై నేడు బీఎస్పీ రైతు ధర్నా

**భూదాన్ పోచంపల్లి, మే 25 (జనంసాక్షి ):** మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో భారీ రైతు ధర్నా మంగళవారం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు మిసాల సైదులు తెలిపారు. ధాన్యం కొనుగోలులో జాప్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే తగిన సిబ్బంది, హమాలీలు, లారీలు ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, ప్రజాసంఘాలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలలో బోర్ ఏర్పాటు చేసిన సర్పంచ్

**పినపాక, మే25(జనంసాక్షి):** పినపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సమస్య పరిష్కారానికి స్థానిక సర్పంచ్ అలివేలు బోరు ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బోర్ వేయిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు గొడిశాల రామనాథం, స్థానిక సర్పంచ్ అలివేలు, ఉప సర్పంచ్ తిరుపతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ , పంచాయతీ సెక్రటరీ చంద్ర కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# టీబీ పూర్తిగా నయమయ్యే వ్యాధి

## సర్పంచ్ వంకాయలపాటి

**పెనుబల్లి, మే 25 (జనంసాక్షి) :** క్షయవ్యాధి (టీబీ) పరీక్షలు, చికిత్స, మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని కారాయిగూడెం గ్రామ సర్పంచ్ వంకాయలపాటి వెంకటేశ్వరావు తెలిపారు. సోమవారం పాత కారాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో లంకాసాగర్ పి.హెచ్.సి ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమంలో సర్పంచ్ వంకాయలపాటి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా 240 మంది అనుమానిత క్షయవ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించగా, 81 మందికి ఎక్స్‌రేలు తీశారు. అలాగే కఫం (తేముడు) పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్సతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా, ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పిం చేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డాక్టర్ కిరణ్ , సర్పంచ్ కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీబీ నోడల్ ఆఫీసర్ నాగేశ్వరరావు (హెచ్ వి ) నిర్మల , ఆరోగ్య పర్యవేక్షకులు, ఎస్ టి ఎస్ సంజీవ్ రమాదేవి ఎం ఎల్ హెచ్ పి లు కవిత, తిరుపతమ్మ, పుల్లమ్మ, అలేఖ్య, ఏ ఎన్ ఎం లు వెంకట నరసమ్మ, నాగేశ్వరి, నాగమణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత, జీపీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### కడ్తాల్ మైసిమాత, శ్రీరాముల ఆలయాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

**గుర్రంపోడు, మే 25: (జనంసాక్షి)**



ఆమనగల్ మండలం కడ్తాల్ గ్రామ పరిధిలోని ప్రసిద్ధ మైసిమాత దేవాలయం, శ్రీరాముల వారి ఆలయంలో సోమవారం పాశం గోపాల్ రెడ్డి - అలివేలమ్మ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ దంపతులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించి, వేద ఆశీర్వచనం చేశారు.పూజా కార్యక్రమాల అనంతరం గోపాల్ రెడ్డి గారి బామ్మర్ది, ప్రముఖులు గంగిడి భూపాల్ రెడ్డి అక్కడికి చేరుకుని దంపతులకు వివాహ రోజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి పూల బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి తమ ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆప్తులు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.

# వడదెబ్బతో కూలీ మృతి



○ నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

○ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్

**ఖమ్మం రూరల్, మే 25 (జనంసాక్షి)**

ఖమ్మం రూరల్ మండలంలోని దారేడు గ్రామానికి చెందిన సిపిఐ కార్యకర్త షేక్ ఇమామ్ (45) ఖమ్మం నగరంలో రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేవారు. ఈ నెల 24వ తేదీన ఎండ తీవ్రతకు గురై అస్వస్థత చెందగా, రాత్రి సమయంలో ఇంటి వద్ద మృతి చెందారు.సోమవారం ఈ విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కూలీ షేక్ ఇమామ్ వడదెబ్బతో మృతి చెందడం అత్యంత బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బత్తిని సీతారాములు, షేక్ నూర్సా, షేక్ మీరా, చిన్నప్ప, సుభాని, షేక్ నూరుద్దీన్, షేక్ జాఫర్, పీరుదోస్ తదితరులు పాల్గొన్నారు.



# రైలు నుంచి జారిపడి వలస కూలీ మృతి

**ఖమ్మం, (జనంసాక్షి) :**

డోర్నకల్ జిఆర్పి పరిధిలోని డోర్నకల్?పాపడపల్లి రైల్వే స్టేషన్ల మధ్య ఇటీవల జరిగిన విషాద ఘటనలో బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీ రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. రాత్రి వేళ బీహార్ నుంచి చెన్నై వైపు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచిన పోలీసులు, మృతుడి వద్ద లభించిన ఆధారాల ఆధారంగా అతడిని బీహార్ రాష్ట్రం భోజ్‌పూర్ జిల్లా అరహో గ్రామానికి చెందిన అరుణ్ పాస్వాన్‌గా గుర్తించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు బీహార్ నుంచి ఖమ్మంకు చేరుకున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లేందుకు కుటుంబానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో, అక్కడికక్కడే అంత్యక్రియలు నిర్వహించేందుకు రైల్వే పోలీసులు అన్నం ఫౌండేషన్‌ను సంప్రదించారు. దీంతో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మృతదేహాన్ని తెల్ల వస్త్రంలో చుట్టి, పూలు, పూలదండలతో గౌరవించి కుటుంబ సభ్యుల సమక్షంలో మల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మృతుడి తల్లి పూల్ మాతో దేవి, అన్నదమ్ములు, రైల్వే పోలీసులు, అన్నం ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలని స్పీకర్‌కు వినతి

**భూదాన్ పోచంపల్లి, మే 25 (జనంసాక్షి):**

పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తడక వెంకటేశ్వర్లు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. భూదాన్ పోచంపల్లి పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు వైద్య సేవల కోసం ఇక్కడికి వస్తున్నారని ఆయన తెలిపారు. ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనిచేసే ఇతర రాష్ట్రాల వలస కార్మికులు అధికంగా నివసిస్తున్నారని పేర్కొన్నారు. మూసి పరివాహక ప్రాంతం కావడంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, కౌన్సిలర్లు కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, దేవరాయ కుమార్, జీనుకాల లావణ్య యాదగిరి, సూరపల్లి రాధిక రమేష్, నాయకులు గుత్తి బాలశంకర్ పాల్గొన్నారు.

### హాలియా మున్సిపాలిటీలో 99 రోజుల ప్రజాపాలన ఇందిరమ్మ ఇల్లు తొలి విడత పర్యవేక్షణ



**హాలియా, జనం సాక్షి**

25 ఏప్రిల్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో కార్యక్రమం భాగంగా హాలియా మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు మున్సిపాలిటీ 4?వ వార్డ్‌లో మొదటి విడతలో పూర్తైన ఇందిరమ్మ ఇళ్లను శనివారం పరిశీలించారు .పర్యవేక్షణ సమయంలో త్రాగునీటి సరఫరా, డ్రైనేజ్ గుట్టలు, వీధుల లైట్ల స్థితి మరియు రహదారులపక్కన పారిశుద్ధి నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల నిర్వహణపై 4వ వార్డ్ కౌన్సిలర్ సలహాదారు శ్రీ కడమంచి శీనూ గారు, మున్సిపల్ స్టాఫ్ మరియు సంబంధిత వర్గాల ప్రజల సహభాగిత్వం తో కూడుకుని పర్యవేక్షణలో పాల్గొన్నారు.చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ: "ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాలకు సురక్షిత, బేసిక్ సదుపాయాలతో కూడిన గృహాలు అందజేసే దిశగా ముందుకు పోతున్నాం. మౌలిక సదుపాయాల పూర్తి పనులు సమయానికి నిమిషణం ద్వారా శాశ్వత ఆకాంక్షలని తీర్చేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉంది" అని చెప్పారు.

# నాట్య కళా ప్రతిభా పురస్కార్ అవార్డ్ ను అందుకున్న ఉమా మాస్టర్

## ప్లానెట్ డి 13 వ వార్షికోత్సవం సందర్భంగా అవార్డుల ప్రదానోత్సవం..

**మణుగూరు, మే 25 (జనంసాక్షి):**

నృత్యం కేవలం శరీరం కదలటం కాదు ఇది భావాల భాష. మన సంస్కృతిని నిలుపుకునే, మన హృదయాన్ని పలికించే పద్ధతని నిరూపించిన మణుగూరు సీనియర్ డాన్స్ మాస్టర్ ఉమాహేశ్వర రావు నాట్య లోకానికి గర్వకారణంగా మారాడు. ఆదివారం హైదరాబాద్ భాస్కర్ ఆడిటోరియం నందు నిర్వహించిన అవార్డ్ ప్రదానోత్సవ కార్యక్రమంలో మణుగూరు బ్లూ మూన్స్ ఈవెంట్స్ ఆర్గనైజర్ ఉమా మాస్టర్ నాట్య కళా ప్రతిబా పురస్కార్ అవార్డ్ ను ప్రముఖ ఫిల్మ్ ఛాంబర్ మెంబెర్స్ రాజు వెడ్స్ రాంబాయి మూవీ డైరెక్టర్ సాయిలు కాంపాటి నిర్మాత వేణు ఉడుగుల, హైకోర్టు అడ్వకేట్ సుబ్బు సింగపోగు చేతుల మీదుగా అందుకున్నారు.గ్రామం నుంచి రాష్ట్ర స్థాయికిసాధారణ కుటుంబ నేపథ్యంతో మొదలైన ఉమా ప్రయాణం సులువు కాదు. ఆర్థిక ఇబ్బందులు, అవకాశాల కొరత, ఎన్ని ఎదురైన అవరోధాలు అన్నింటినీ దాటి నాట్యాన్ని తన శ్వాసగా మార్చుకున్నారు. నృత్యంపై లోతైన అధ్యయనం చేసి, సంప్రదాయ విలువలకు ఆధునిక స్పర్శను జోడించి ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. గురువు గా మారిన ఉమా వేదికలకే పరిమితం కాలేదు. నాట్యాన్ని జీవన విధానంగా మార్చే గురువుగా నిలిచారు. చిన్నారుల నుంచి యువత వరకు వందల మందికి శిక్షణ పేద విద్యార్థులకు ఉచిత నాట్య తరగతులు నిర్వహించారు. ఏళ్ల తరబడి చేసిన కృషికి నాట్య రంగంలో ఆయన చూపిన నిబద్ధతకు గుర్తింపుగా కళ ప్రతిభా అవార్డు అందుకున్నాడు. ఈ అవార్డు ఆయన ఒక్కరికి మాత్రమే కాదు శిక్షణ పొందిన ప్రతి శిష్యునికి,ఆయననాట్యాన్ని చూసి ప్రభావితమైన ప్రతి హృదయానికి దక్కిన గౌరవం. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ దాసరి చంటి, బైకర్ మూవీ డైరెక్టర్ అభిలాష్ రెడ్డి గారు,శ్యామ్ పొదిల గారు, డాన్స్ యూనియన్ ప్రెసిడెంట్ రాయల రాజు , ప్రవీణ్ మాస్టర్, సంపత్ మాస్టర్, సతీష్ మాస్టర్, ప్రసాద్ మాస్టర్, మరియు అన్ని జిల్లాల డాన్స్ మాస్టర్లు, డ్యాన్సర్స్ తదితరులు పాల్గొన్నారు.






# వడదెబ్బతో యువకుడు మృతి



**హుజూర్ నగర్ మే 25 (జనంసాక్షి)**

వడదెబ్బతో యువకుడు మరణించిన సంఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం నాగవెల్లి శివాజీ తండ్రి మట్టపల్లి ( 31) సంవత్సరాలు వీడియో ఎడిటర్ గా పని చేస్తున్నాడు, ప్రతిరోజు హుజూర్ నగర్ నుండి కోదాడ వెళ్లి అక్కడ వీడియో ఎడిటింగ్ పని చేసుకుని సాయంత్రం ఇంటికి తిరిగి వస్తాడు, యధావిధిగా సోమవారం కూడా తాను నివాసం ఉంటున్న ఇంటి నుండి కోదాడకు బయలుదేరి వెళ్లి మరల వెంటనే ఇంటికి తిరిగివచ్చి కళ్ళు తిరుగుతున్నాయి నీరసంగా ఉంది అని చెప్పి ఇంటి నందు పడుకొని ఉండగా తన భార్య అయిన శృతి వారి బంధువులకు తెలియపరిచి హాస్పిటల్ తీసుకుని వెళ్లేసరికి డాక్టర్ పరిశీలించి చూసి అప్పటికే చనిపోయాడని తెలిపారు. భార్య నాగవెల్లి శృతి ఫిర్యాదు మేరకు హుజూర్ నగర్ ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

# సాయిబాబా జీవితం మానవత్వానికి ప్రతీక

## రమణేశ్వరం సభలో ప్రముఖుల వెల్లడి

**భువనగిరి (ప్రతినిధి)మే, 25(జనంసాక్షి):**
షిర్డీ సాయిబాబాపై ఇటీవల కాలంలో పలువురు వ్యక్తులు చేస్తున్న వివిధ ఆరోపణలకు స్పష్టతనిస్తూ, ప్రామాణిక ఆధారాలతో సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి రచించిన "శత ప్రశ్న శరసంధానం" గ్రంథాన్ని ఘనంగా ఆవిష్కరించారు. నాగిరెడ్డిపల్లిలోని రమణేశ్వరంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా జరిగింది.షిర్డీ సాయిబాబా జీవితం, బోధనలు, ఆధ్యాత్మిక పరంపరపై వస్తున్న సందేహాలు, విమర్శలు మరియు ఆరోపణలకు సమాధానంగా ఈ గ్రంథాన్ని సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. "శత ప్రశ్న శరసంధానం" పేరుతో రూపొందించిన ఈ పుస్తకాన్ని సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి మొత్తం 11 భాషల్లో రచించడం విశేషం. భక్తుల్లో నెలకొన్న అనేక సందేహాలకు చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రామాణిక ఆధారాలతో సమగ్ర వివరణ ఇవ్వడమే ఈ గ్రంథం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ షిర్డీ సాయి దేవాలయాల నిర్వాహకులు, ట్రస్టు సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సాయి మందిరాల ప్రతినిధులు మాట్లాడుతూ, సాయి బాబాపై అసత్య ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.సిద్ధగురు రమణానందా





మహర్షి ప్రసంగిస్తూ, ఏ ఆధ్యాత్మిక మహానుభావుడి గురించి అయినా అవగాహన లేకుండా విమర్శలు చేయడం సమాజంలో అయోమయానికి దారితీస్తుందని అన్నారు. సాయిబాబా జీవితం మానవత్వం, సేవాభావం, సమానత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. భక్తుల సందేహాలకు సమగ్ర సమాధానంగా ఈ గ్రంథాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. రమణేశ్వరంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**చండూరు, మే 25 (జనంసాక్షి)**
సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నందు 3,85,500/- రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ కౌన్సిలర్లు అందరు కలిసి 13 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.



ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కృషితో అనేకమంది పేద కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నాయని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్, కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, ఐతరాజు మల్లేష్,బోడ వెంకటేష్, నల్ల సత్యనారాయణ, ఇరిగి వెంకటేశం, పన్నాలు లింగయ్య,పందుల సత్యం, గంట యాదయ్య,మాస కృష్ణ, జూలూరు వెంకటేశం,లతీఫ్, ఏకాలపు ఆంజనేయులు, ఇరిగి శంకర్, రావిరాల రాజు, బుషిపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళికతోనే మహిళా సంఘాల బలోపేతం

**కోదాడ( జనంసాక్షి):**
పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లిశ్వరి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నెని వెంకటరత్నం బాబులు అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలాజీ నగర్ ఏడవ వార్డులో ఏర్పాటు చేసిన స్లమ్ సమాఖ్య సర్వసభ్య సమావేశానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడు లేని విధంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నదని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలన్నారు. మహిళా సమాఖ్యల బలోపేతానికి, పట్టణ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. మెప్మా



విభాగం ఆధ్వర్యంలో నేటి నుండి 30 వరకు జరగనున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోదాడలోనే నెంబర్ వన్ స్థానంలో ఇతరులకు ఆదర్శంగా పొదుపు సంఘాలను నడుపుతున్న బాలాజీ నగర్ లీడర్లను, ఆర్పి లను శాలువా,పూల బొకేలతో ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చైతన్య నాయక్, మాజీ కౌన్సిలర్ సైదా నాయక్,మెప్మా సీఈవో వెంకన్న, ఆర్పీలు షేక్ పర్వీన్, షేక్ షాహిన్ మహిళా సంఘాల లీడర్లు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు లో రైతుల ఇబ్బందులు ,అధికారుల నిర్లక్ష్యం

## లారీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు

**యాదాద్రి జిల్లా తుర్కపల్లి, మే 25 (జనంసాక్షి)**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొలత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు అన్నారు.సోమవారం తుర్కపల్లి మండలం గోపాలపురం, నాగాయపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల దాన్యం తరలింపుకు లారీలు రావడం లేదని ,ఉన్నతాధికారులు స్పందించి లారీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అక్రమ మట్టి లారీలను ఒక్కరోజు కేటాయిస్తే సెంటర్లో వడ్లను తగ్గించవచ్చని ఇట్టి సమస్యను అధికారులు త్వరగా స్పందించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండబోయిన శ్రీశైలం దాసరి కొండల్, ఉడత రాజు, చిన్నరాజుచింటూ,లకావత్తులక్ష్మణ్,రైతులు పాల్గొన్నారు.



# బక్రీద్‌కు భువనగిరి సిద్ధం

- ఈద్గాల వద్ద ముమ్మర ఏర్పాట్లు
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు
- మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్

**భువనగిరి, మే 25 (జనంసాక్షి)**
బక్రీద్ పండుగను పురస్కరించుకుని భువనగిరి పట్టణం లోని ఈద్గాల వద్ద మున్సిపల్ అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టారు. భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సంబంధిత సిబ్బందితో కలిసి ఈద్గాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ తరఫున అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, రహదారి శుభ్రత వంటి అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల సహకారంతో పండుగను ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈద్గా ఖతీబ్ ఫరూక్, వార్డ్ కౌన్సిలర్లు ఎండి షఫీక్ అహ్మద్, ఎండి లాయిక్ అహ్మద్, ఎండి బురహన్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి కౌసర్, ఎండి షరీఫ్, ఇక్బాల్ చౌదరి, ఎండి కాజమ్, ఎండి నజీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.





# ఇల్లూరులో వైద్య శిబిరం - వడదెబ్బ పై అవగాహన

**మధిర మే 25 (జనంసాక్షి):**
జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు ఆదేశాల మేరకు మధిర మండలం పీహెచ్ సీ దెందుకూ రు వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లూరు బీసీ కాలనీలో గ్రామ సర్పంచ్ చేకూరి అదిలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి బీపీ, షుగర్ పరీక్షలు వృద్ధులకు నిర్వహించి తగిన మందులు ఇచ్చారు. అదే విధంగా వడదెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సంపూర్ణముగా పారా మెడికల్ సిబ్బంది వివరించారు. ఓ ఆర్ యస్ ద్రావణం ఎలా తయారు చేసుకోవాలో ప్రాక్టికల్ గా కలిపి చూపించడం జరిగింది. ఆశ, అంగన్వాడీ లు, ఐకేపీ కార్యకర్తల వద్ద ఓ ఆర్ యస్ పాకెట్స్ నిల్వ ఉంచినారు. కొంతమంది వృద్ధులకు ఓ ఆర్ యస్ పంపిణి చేసినారు. మండలంలో పీహెచ్ సీ పరిధిలో ఏమర్జెన్సీ వైద్య బృందాలు ఏర్పాటు చేసినట్లు పీహెచ్ సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపురం పల్లె దవఖానా ఎమ్ ఎల్ హెచ్ పి ఐశ్వర్య హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, ఏఎన్ఎమ్ సత్యవాణి, అంగన్వాడీ ప్రసన్న కుమారి ఏఎన్ఎమ్ విజయ కుమారి, అంగన్వాడీ లు లక్ష్మి ప్రసన్న,బి నాగమణి, ఆశ కార్యకర్త, చంద్రకళ, గ్రామ ప్రజలు, పెద్ద లు పాల్గొన్నారు.








## ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం

### టి ఆర్ ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి

### తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**మోటకొండూరు , మే 25 (జనంసాక్షి):** రైతు ఆరు గాలం రక్తాన్ని చెమటగా మార్చి ధాన్యాన్ని పండిస్తే పండించిన పంటను కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంతో రైతు కళ్ళల్లో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు. సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . అనంతరం కందడి మణిపాల్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంట ఎక్కడ కల్లాలో అక్కడే నిలిగిపోతున్నాయి. ప్రభుత్వం కొనుగోలు చేసే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవరిస్తుందని రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం తనకేమి సంబంధం లేదన్నట్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నడుస్తుందని ధాన్యం కొనుగోలు విషయంలో దళారులు,రైసు మిల్లర్లు అవినీతి అధికారులు సిండికేట్ అయి ప్రభుత్వం పాలించే నాయకులు చోద్యం చూసినట్లు చూస్తున్నారని అన్నారు. పేరుకే ప్రజాపాలన రాష్ట్రం లో రాజ్యమేలేది అవినీతి పాలన,దళారుల పాలన రాజ్యమేలుతుందని అన్నారు . రైతుల సమస్యను పరిష్కరించడంలో ధాన్యం కొనుగోలు చేసే విషయంలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫల మైందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే రైతు పండించిన ధాన్యాన్ని వారం 10 రోజులలో కల్లాలలో ఒక గింజ ఉండకుండా పూర్తిగా కొనుగోలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి , మంత్రుల ఇల్లు ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు ఎత్తరి గణేష్,కాడే ఉపేందర్, కానుగంటి శ్రీనివాస్, వడ్డబోయిన బిక్షపతి, యాద గిరి, చంద్రయ్య, మల్లేష్, శ్రీధర్, బాలమ్మ, నర్సమ్మ, లక్ష్మి,చంద్రమ్మ, తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వేదికగా మహేందర్‌కు కీలక బాధ్యతలు

### ○ ఢిల్లీలో నియామక పత్రం స్వీకారం ○ పార్టీ బలోపేతమే లక్ష్యమన్న మహేందర్



**భువనగిరి, మే 25 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగానికి కొత్త ఊపు తీసుకొచ్చేలా భువనగిరి పట్టణానికి చెందిన యువ నాయకుడు కాకునూరి మహేందర్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యాలయం 'ఇందిరా భవన్'లో నిర్వహించిన కాంగ్రెస్ ఎస్సీ విభాగం జాతీయ సదస్సులో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. జాతీయ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రాజ్ పాల్ గౌతమ్, రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జాతీయ కోఆర్డినేటర్ నాగరిగారి ప్రీతం చేతుల మీదుగా కాకునూరి మహేందర్ అధికారిక నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, జాతీయ సమన్వయకర్త కొప్పుల రాజు సహా దేశంలోని పలు రాష్ట్రాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరుకావడం విశేషం. ఈ సందర్భంగా కాకునూరి మహేందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా మంత్రులు, ప్రభుత్వ విప్ డిసిసి అధ్యక్షుడు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం, జిల్లా సమన్వయకర్త మంజుల సూర్యకిరణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఇకపై యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగాన్ని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తానని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎస్సీ విభాగం కీలక శక్తిగా నిలిచేలా కృషి చేస్తానని మహేందర్ స్పష్టం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి దంపతులకు పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మోటకొండూరు బీఆర్ఎస్ శ్రేణులు



**మోటకొండూరు, మే 25(జనంసాక్షి):** ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునీత మరియు టెస్కాబ్ మాజీ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి వివాహ వార్షికోత్సవం (పెండ్లిరోజు) సందర్భంగా మోటకొండూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన శ్రేణులు వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంగా వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ పరామర్శ పట్ల గొంగిడి దంపతులు హర్షం వ్యక్తం చేస్తూ మోటకొండూరు మండల బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మోటకొండూరు మండల యువజన అధ్యక్షులు బీసా కృష్ణంరాజు, మండల సెక్రెటరీ జనరల్ పన్నాల నవీన్ రెడ్డి, మహేంద్ర యువసేన నాయకులు కానుగు రాజు, మండల బి ఆర్ ఎస్ వి ఉపాధ్యక్షులు,వార్డు మెంబర్ బండి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి



**చిలుకూరు, మే 25(జనంసాక్షి):** అఖిల భారత కిసాన్ సభ పిలుపు మేరకు మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా ట్రాక్టర్లను తాళ్లతో లాగుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సంధర్బంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిందన్నారు. 2014 కన్నా ముందు కేవలం 60 రూపాయలు ఉన్న పెట్రోల్ ధర నేడు రూ.112కు చేరుకున్నదని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మోదీ ప్రభుత్వ తప్పిదంతోనే దేశ ప్రజలపై ధరల భారం పడుతోందన్నారు. ఇప్పటికైనా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. పంటలకు మద్దతు ధరలను డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు అ2,+ 50 పెంచాలని రైతులు నిరంతరంగా పోరాడుతున్నా కేవలం 72 రూపాయలను మాత్రమే పెంచడం, ఇతర పంటలకు కేవలం పైసలు మాత్రమే అతి నామ మాత్రంగా పెంచటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు కొండ కోటయ్య, పుట్టపాక అంజయ్య, కస్తూరి సత్యం, కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల కనకారావు, గంగిరెడ్డి రవీంద్రారెడ్డి, గుజ్జుల ముత్తారెడ్డి, కొండా శేషమ్మ, బొడ్డు కాశయ్య, మల్లమ్మ, సైదులు, చిలువేరు రామలింగం, ఎర్రయ్య, కొండ శ్రీకాంత్, పోలెబోయిన రాములు, బెల్లంకొండ భుజంగరావు, తదితరులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

### బక్రీద్‌కు గోవుల కుర్బానీ వద్దు.. హిందువుల మనోభావాలను గౌరవిద్దాం

### మత సామరస్యం కోసం ముస్లిం పెద్దల నిర్ణయం అభినందనీయం

### మునుగోడు నియోజకవర్గ మైనార్టీ సంఘం కోఆర్డినేటర్ అబ్దుల్ రజాక్



**మర్రిగూడ, మే 25 (జనంసాక్షి)** గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని మునుగోడు నియోజకవర్గ మైనార్టీ సంఘం కోఆర్డినేటర్ అబ్దుల్ రజాక్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు." భారతదేశంలో గోవును కోట్లాది మంది హిందువులు పవిత్రంగా భావిస్తారు. మత సామరస్యాన్ని కాపాడేందుకు, హిందువుల మనోభావాలను గౌరవిస్తూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను కుర్బానీ ఇవ్వకూడదని ముస్లిం మత పెద్దలు తీసుకున్న నిర్ణయం అభినందనీయం" అని రజాక్ పేర్కొన్నారు." దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలంటే అన్ని మతాల ప్రజలు ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుకోవాలి. ఈ మేరకు ముస్లిం పెద్దలు ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయం. వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు" అని ఆయన తెలిపారు. గో సంరక్షణ కేవలం ఒక మతానికి సంబంధిం చిన అంశం కాదని, భారతీయ సంస్కృతి, వ్యవసాయ రంగానికి గోవు వెన్నెముక అని రజాక్ అభిప్రాయ పడ్డారు. అందుకే గోవును జాతీయ జంతువుగా ప్రకటించి చట్టపరమైన రక్షణ కల్పించాలని కేంద్రాన్ని కోరారు.

## నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం

### 60 మందికి 24.59 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు

### మర్రిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్



**మర్రిగూడ, మే 25 (జనం సాక్షి)** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు మొత్తం ?24,59,000 రూపాయల చెక్కులను మండల అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటోందని తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవతో నియోజకవర్గంలో వేలాది మందికి లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్